# విశ్రాంతిదినమును పాటించమని క్రొత్త నిబంధనలో ఆజ్ఞ లేదా?

---------------------------------------------

## బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ

అయ్యా! విశ్రాంతిదినమును గూర్చి నూతన నిబంధనలో చూపించమంటూ సవాళ్ళు చేస్తున్న సహోదరులారా! నేను మీ ముందు ఒక ప్రశ్న ఉంచుతున్నాను, దానికి మీరు సమాదానము వెతికి పంపించండి.

యషువ మెస్సీయ పాత నిబంధనలోని కొన్నిటిని మార్చి వాటికి వేరే విధంగా నడుచుకోమని చెప్పడం జరిగింది:

ఉదాహరణకు:

1, మత్తయి 5:21. నరహత్య చేయవద్దు;

నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని

పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా.

2, మత్తయి 5:27. వ్యభిచారము చేయవద్దని

చెప్పబడిన మాట మీరు విన్నారుగదా;

3, మత్తయి 5:33. మరియు నీవు అప్రమాణము

చేయక నీ ప్రమాణములను ప్రభువునకు

చెల్లింపవలెనని పూర్వికులతో చెప్పబడిన

మాట మీరు విన్నారు గదా,

4, మత్తయి 5:38. కంటికి కన్ను, పంటికి పల్లు

అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా.

5, మత్తయి 5:43. నీ పొరుగువాని ప్రేమించి,

నీ శత్రువును ద్వేషించుమని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా;

అంటూ నేను మీతో చెప్పునదేమనగా అని తను ఏమి చెప్పి సవరించాడో లేక బలోపేతం చేసాడో లేక మీరు ఏమీనుకుంటున్నారో అది + దానిలాగున ...

**విశ్రాంతిదినమును గూర్చి ఇశ్రాయేలు ప్రజలతో చెప్పబడిన మాట (ఆజ్ఞ) మీరు విన్నారు గదా! లేక చదివారు గదా! నేను మీతోచెప్పునదేమనగా ..ఇక మీరు దానిని పాటించనవసరం లేదు అది ధర్మశాస్త్రములో ఒక ఆజ్ఞ, అది కేవలం ఇశ్రాయేలీయులకే ఇవ్వబడినది క్రైస్తవులైన మీకు ఇవ్వబడలేదు మీరు నా పునరుత్థానదినమున (ఆదివారం) నన్ను ఆరాధించండి, నేను విశ్రాంతిదినమును మార్చేసి ఆదివారం మీకు ఇస్తున్నాను లేక ఇచ్చాను అన్నట్లుగా ఒక్క లేఖన ఆధారం నాకు చూపించండి.**

**అలాగే పాత నిబంధనలోని ..............**

**వావివరుసలు మార్చేసినట్లు**

**పాప క్షమాపణకు రక్తం (బలి) అవసరం లేదన్నట్లు**

**పవిత్ర ఆహారం మానేసి ఏగడ్డి అయినా తినెయ్యెచ్చు అన్నట్లు**

**పురిటాలుకి రక్త శుద్ధి దినములు లేవన్నట్లు**

**మానవులకి మానవులకి మధ్య ధర్మం లేనట్లు**

**దశమభాగములు, కానుకలు ఇవ్వనక్కర్లేదన్నట్లు**

**కృప అనేది పాత నిబంధనలో లేనట్లు**

**ధర్మశాస్త్రముతో ఇప్పుడు పనిలేదన్నట్లు**

**ధర్మశాస్త్రములో ప్రధానమైనవి లేవన్నట్లు**

**(విశ్వాసము, కనికరము, ప్రేమ మత్తయి 23:23)**

**ధర్మశాస్త్రములో ప్రధానమైన ఆజ్ఞ లేదని**

**(దేవుడిని ప్రేమించడం మత్తయి 22:36-40)**

నాకు చూపించండి...

ఇక్కడ మీకు ఇంకొక విషయం కూడా చెపుతాను వినండి.

రోమా 13:8-10లో 10 ఆజ్ఞలను గూర్చి మాట్లాడుతున్నాడు.

**రోమా 13:8. ఒకని నొకడు ప్రేమించుట విషయములో తప్పమరేమియు ఎవనికిని అచ్చియుండవద్దు. పొరుగువానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెరవేర్చినవాడు.9. ఏలాగనగా వ్యభిచరింపవద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలవద్దు, ఆశింపవద్దు, అనునవియు, మరి ఏ ఆజ్ఞయైన ఉన్న యెడల అదియు నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింప వలెనను వాక్యములో సంక్షేపముగా ఇమిడియున్నవి.10. ప్రేమ పొరుగువానికి కీడు చేయదు గనుక ప్రేమకలిగి యుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే.**

అందులో

9వ వచనం చూడండి

వ్యభిచరింపవద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలవద్దు, ఆశింపవద్దు, అనునవియు,

**మరి ఏ ఆజ్ఞయైన ఉన్న యెడల**

అదియు నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను వాటి గూర్చి మాట్లాడుతున్నాడు.

ఇప్పుడు

వ్యభిచరింపవద్దు, **అనునది ఎన్నవ ఆజ్ఞ? .........................................6వ ఆజ్ఞ**

నరహత్య చేయవద్దు, **ఇది ఎన్నవది? ....................................................5వ ఆజ్ఞ**

దొంగిలవద్దు, **ఇది ఎన్నో ఆజ్ఞ? ..........................................................7వ ఆజ్ఞ**

ఆశింపవద్దు, అనునవియు, **దీని నంబర్ ఏంత? ................................9.10 ఆజ్ఞలు**

**"మరి ఏ ఆజ్ఞయైన ఉన్న యెడల"** దీని అర్థం ఏమిటి?

**"మరి ఏ ఆజ్ఞయైన ఉన్న యెడల"** అంటే ఇంకా ఎన్ని ఆజ్ఞలు ఉన్నాయి?

అంటే ఇంకా ఇన్ని ఆజ్ఞలు ఉన్నాయి? **1,2,3,4,,8**

**1, నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు**

**2, విగ్రహాలను చేసుకోకూడదు**

**3, తండ్రిని తల్లిని సన్మానించాలి**

**4, విశ్రాంతిదినమును ఆచరించాలి**

**8, అబద్ధసాక్ష్యము పలకకూడదు**

మరి ఇందులోని 4ఆజ్ఞ సంగతి ఏమిటి?

**4, విశ్రాంతిదినమును ఆచరించాలి**

ఇప్పుడు చెప్పండి విశ్రాంతి దినము క్రైస్తవులకు ఉన్నదా? లేదా?

పైగా మీరు 10 ఆజ్ఞలలో 9ఆజ్ఞలే ఉన్నాయి ఒక్క ఆజ్ఞ మాత్రం లేదు అని కుంటిసాకులు చెపుతారు. ఆఒక్కటే విశ్రాంతిదినం. దాన్ని తప్పించెయ్యడానికి మీరు ఆడే నాటకం అది.

మేము విశ్రాంతిదినము గురించి చెపుతుంటే మీరు విశ్రాతిని గూర్చి మాట్లాడతారు. అసలు విశ్రాంతిదినమునకొ - విశ్రాంతికి ఏమిటి సంబంధము? మీరేమి బోధకులయ్యా? దేనికి మీకు ఇంత బాధ?

అందుకే ఇప్పుడు మీరు చూపించి సత్యవంతులని నిరూపించుకొనండి, లేదా సత్యాన్ని వెబడించి సత్య సంబంధులుగా జీవించండి.

## 10 ఆజ్ఞలు:

============

1, నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు

2, విగ్రహాలను చేసుకోకూడదు

3, తండ్రిని తల్లిని సన్మానించాలి

*4, విశ్రాంతిదినమును ఆచరించాలి*

5, నరహత్య చేయకూడదు

6, వ్యభిచరింపకూడదు

7, దొంగిలకూడదు

*8, అబద్ధసాక్ష్యము పలకకూడదు*

9, పొరుగువాని ఇల్లు ఆశింపకూడదు

10 పొరుగువానిది ఏదీ ఆశింపకూడదు

**యషువ మెస్సీయ పాత నిబంధనలోని కొన్నిటిని మార్చి వాటికి వేరే విధంగా నడుచుకోమని చెప్పడం జరిగింది:**

**ఉదాహరణకు:**

| | |
|---|---|
| మత్తయి 5:21. నరహత్య చేయవద్దు; నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా.<br><br>నిర్గమకాండము 20:13, నిర్గమకాండము 21:12, లేవీయకాండము 24:17, ద్వితీయోపదేశకాండము 5:17 | మత్తయి 5: 22. నేను మీతో చెప్పునదేమనగా తన సహోదరునిమీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పు వాడు మహాసభకు లోనగును; ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును.<br><br>23. కావున నీవు బలిపీఠమునొద్ద అర్పణము నర్పించుచుండగా నీమీద నీ సహోదరునికి విరోధ |

| | |
|---|---|
| | మేమైననుకలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చినయెడల<br><br>24. అక్కడ బలిపీఠము నెదుటనే నీ యర్పణము విడిచిపెట్టి, మొదట వెళ్లి నీ సహోదరునితో సమాధానపడుము; అటు తరువాత వచ్చి నీ యర్పణము నర్పింపుము.<br><br>25. నీ ప్రతి వాదితో నీవును త్రోవలో ఉండగానే త్వరగా వానితో సమాధానపడుము; లేనియెడల ఒకవేళ నీ ప్రతివాది నిన్ను న్యాయాధిపతికి అప్పగించును, న్యాయాధిపతి నిన్ను బంట్రౌతుకు అప్పగించును, అంతట నీవు చెరసాలలో వేయబడుదువు.<br><br>26. కడపటి కాసు చెల్లించువరకు అక్కడ నుండి నీవు వెలుపలికి రానేరవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. |
| మత్తయి 5:27. వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా;<br>నిర్గమకాండము 20:14, ద్వితీయోపదేశకాండము 5:18 మత్తయి 5:31.<br><br>తన భార్యను విడనాడు వాడు ఆమెకు పరిత్యాగ పత్రిక యియ్యవలెనని చెప్ప బడియున్నది గదా;<br>ద్వితీయోపదేశకాండము 24:1-3 | మత్తయి 5:32. నేను మీతో చెప్పునదేమనగా వ్యభిచారకారణమునుబట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు; విడనాడబడినదానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నా డు. |
| మత్తయి 5:33. మరియు నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణములను ప్రభువునకు చెల్లింపవలెనని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, | మత్తయి 5:34. నేను మీతో చెప్పునదేమనగా ఎంతమాత్రము ఒట్టుపెట్టుకొనవద్దు; ఆకాశము తోడన వద్దు; అది దేవుని సింహాసనము,భూమి తోడన వద్దు, |

| | |
|---|---|
| నిర్గమకాండము 20:7,<br>లేవీయకాండము 19:12,<br>సంఖ్యాకాండము 30:2,<br>ద్వితీయోపదేశకాండము 5:11,<br>ద్వితీయోపదేశకాండము 23:21 | 35. అది ఆయన పాదపీఠము, యెరూషలేముతోడన వద్దు; అది మహారాజు పట్టణము<br><br>36. నీ తల తోడని ఒట్టుపెట్టుకొనవద్దు, నీవు ఒక వెంట్రుకనైనను తెలుపుగా గాని నలుపుగా గాని చేయలేవు.<br><br>37. మీ మాట అవుననంటే అవును, కాదంటే కాదు అని యుండవలెను; వీటికి మించునది దుష్టునినుండి పుట్టునది. |
| మత్తయి 5:38. కంటికి కన్ను, పంటికి పల్లు అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా.<br>నిర్గమకాండము 21:24,<br>లేవీయకాండము 24:20,<br>ద్వితీయోపదేశకాండము 19:21 | మత్తయి 5:39. నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడ త్రిప్పుము.<br><br>40. ఎవడైన నీమీద వ్యాజ్యెము వేసి నీ అంగీ తీసికొనగోరిన యెడల వానికి నీ పైవస్త్రముకూడ ఇచ్చివేయుము.<br><br>41. ఒకడు ఒక మైలు దూరము రమ్మని నిన్ను బలవంతము చేసినయెడల, వానితో కూడ రెండు మైళ్లు వెళ్లుము.<br><br>42. నిన్ను అడుగువానికిమ్ము, నిన్ను అప్పు అడుగ గోరువానినుండి నీ ముఖము త్రిప్పు కొనవద్దు. |
| మత్తయి 5:43. నీ పొరుగువాని ప్రేమించి, నీ శత్రువును ద్వేషించుమని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా;<br>లేవీయకాండము 19:18 | మత్తయి 5:44. నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.<br>45. ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతి మంతులమీదను వర్షము కురిపించుచున్నాడు. |

| | |
|---|---|
| | 46. మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును ఆలాగు చేయుచున్నారు గదా.<br>47. మీ సహోదరులకు మాత్రము వందనము చేసిన యెడల మీరు ఎక్కువ చేయుచున్నదేమి? అన్యజనులును ఆలాగు చేయుచున్నారు గదా.<br>48. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు. |

విశ్రాంతిదినమును గూర్చి ఇశ్రాయేలు ప్రజలతో చెప్పబడిన మాట (ఆజ్ఞ) మీరు విన్నారు గదా! లేక చదివారు గదా! నేను మీతోచెప్పునదేమనగా ..ఇక మీరు దానిని పాటించనవసరం లేదు అది ధర్మశాస్త్రములో ఒక ఆజ్ఞ, అది కేవలం ఇశ్రాయేలీయులకే ఇవ్వబడినది క్రైస్తవులైన మీకు ఇవ్వబడలేదు మీరు నా పునరుత్థానదినమున (ఆదివారం) నన్ను ఆరాధించండి, నేను విశ్రాంతిదినమును మార్చేసి ఆదివారం మీకు ఇస్తున్నాను లేక ఇచ్చాను అన్నట్టుగా ఒక్క లేఖన ఆధారం నాకు చూపించండి.

| | |
|---|---|
| విశ్రాంతిదినమును గూర్చి ఇశ్రాయేలు ప్రజలతో చెప్పబడిన మాట (ఆజ్ఞ) మీరు విన్నారు గదా! లేక చదివారు గదా! | నేను మీతోచెప్పునదేమనగా ..ఇక మీరు దానిని పాటించనవసరం లేదు అది ధర్మశాస్త్రములో ఒక ఆజ్ఞ, అది కేవలం ఇశ్రాయేలీయులకే ఇవ్వబడినది క్రైస్తవులైన మీకు ఇవ్వబడలేదు మీరు నా పునరుత్థానదినమున (ఆదివారం) నన్ను ఆరాధించండి, నేను విశ్రాంతిదినమును మార్చేసి ఆదివారం మీకు ఇస్తున్నాను లేక ఇచ్చాను అన్నట్టుగా ఒక్క లేఖన ఆధారం నాకు చూపించండి. |

Bro. Isaac E. Kusuma AOTLE-INDIA Malikipuram – 533 253 E.G.Dist., A.P.,
www.aotle-india.org Cell: 98493 85038, 94400 85737